epaper.telugurekhamedia.com

TELUGU REKHA TELUGU DAILY

# తెలుగు రేఖ

సంపుటి : 01 సంచిక : 91 పేజీలు : 4 వెల : రూ. 2.00

తెలుగు దినపత్రిక

బుధవారం 21 మే 2025 తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ RNI No.TELTEL/2010/31853





# కాళేశ్వరం కమిషన్ దూకుడు

- విచారణలో మరింత వేగం
- కెసిఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెల హాజరుకు నోటీస్లు

**కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.**

2 లో..



హైదరాబాద్,మే20(తెలుగు రేఖ): మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు,

## సిఎం రేవంత్‌తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్,మే20(తెలుగు రేఖ):



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## దేశానికి రోల్ మోడల్
# భూభారతి




- జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామంలో సదస్సు
- 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ
- భూ సమస్య పరిష్కారానికి ఒక రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదు
- దరఖాస్తు కూడా ఉచితం
- జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- 20 లక్షల ఇల్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సైదాపూర్ (తెలుగు రేఖ) మే 20: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం కరీంనగర్ జిల్లాలోని భూభారతి పైలట్ మండలం సైదాపూర్ లోని ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అవగాహనా సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి కొత్త రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా సైదాపూర్ మండలాన్ని పైలట్ గా ఎంపిక చేసామని, ఇప్పటివరకు ఈ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1600 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.

2 లో..

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

- పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
- తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,మే20 (తెలుగు రేఖ): మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్



2 లో..

## చట్టం ముందు అందరూ సమానమే

- కాళేశ్వరం విచారణకు కెసిఆర్ హాజరు కావాలి
- మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య



2 లో..

పెద్దపల్లి,మే20 (తెలుగురేఖ):కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపు తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని,వివరాలు వెల్లడించాలని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటు న్నాన న్నారు. అయితే చట్టం ముందు అందరూ సమాన మేనని ఆయనని చెప్పారు. కేసీఆర్ కు కాళేశ్వరం విచారణ కమిటీకి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ

## యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

- లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా

న్యూఢిల్లీ,మే20(తెలుగురేఖ):హర్యానాకు చెందిన యూట్యూ బర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న



2 లో..

## గల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

- ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,మే20 ( తెలుగు రేఖ): హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు-, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై




స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు

2 లో..

## వక్ఫ్ చట్టంపై మరోమారు
# సుప్రీం విచారణ

- ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ
- సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ,మే20 (తెలుగురేఖ): వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని

2 లో..

## రైతులను ఆదుకునేందుకు
# అన్ని చర్యలు

- పెరిగిన పంటల దిగుడి...ధరలపై ప్రభావం
- రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ
- లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి
- కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,మే20(తెలుగు రేఖ): రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## చట్టం ముందు అందరూ సమానమే

కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ ఇ(ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. తప్పు చేయకపోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్ పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భం గా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసింది.

## గల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ- స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇటు-వంటి ఘటనలపై సున్నితంగా స్పందించడమే కాకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కమిటీ- ఏర్పాటు- ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

**హైదరాబాద్,మే20(తెలుగు రేఖ):**

నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

## వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

హైదరాబాద్,మే20 ( **తెలుగు రేఖ**):

వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

**దేశానికి రోల్ మోడల్**

## భూభారతి

న్యాయపరమైన సమస్యలన్నీ భూభారతి ద్వారా అధికారులు తప్పక త్వరలోనే పరిష్కరిస్తారని వివరించారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు.

ధరణిలో చిన్నచిన్న పొరపాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు. ఎంతోమంది రైతులు న్యాయస్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు.

భూభారతిలో భాగంగా భూమి రిజిస్ట్రేషన్ చేసే సందర్భంలోనే సర్వే చేయించి ఆ మ్యాప్ ను పాస్ పుస్తకాలలో అప్లోడ్ చేస్తామని వివరించారు. ఈ మ్యాప్ వల్ల భావి తరాలకు ఇబ్బందులు ఉండబోవని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 6000 మంది సర్వేయర్లకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000 కి పెంచుతున్నామని తెలిపారు.

జూన్ 2 నుండి ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. ప్రతి భూమికి భూధార్ నెంబర్ వస్తుందని తెలిపారు.

జూన్ 2 నుండి తహసీల్దార్ స్థాయి అధికారులు ప్రతి గ్రామానికి వస్తారని, భూ సమస్యల దరఖాస్తులు వారికి అందించాలని తెలిపారు. ఒక్క రూపాయి ఫీజు కూడా ఎవరికీ చెల్లించాల్సిన పనిలేదని, శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. దరఖాస్తు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు. నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య తయారుచేసిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ధరణి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని వివరించారు. ఈ చట్టంలో అప్పీలుకు అవకాశం ఉన్నందున అధికారి న్యాయం చేయలేదని భావిస్తే పై స్థాయి అధికారులకు, సీసీఎల్ఏ కి అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి సమస్యకు ఈ చట్టంలో అవకాశం ఉందని, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని తెలిపారు.

ప్రతి పేదవాడికి గూడు ఉండాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యాయని తెలిపారు. 20 లక్షల ఇండ్లు కట్టాలనేది ప్రభుత్వ లక్ష్యమని, విడతల వారీగా ఈ లక్ష్యాన్ని నెరవేరుస్తామని అన్నారు. అప్పుల భారం ఉన్నా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా సన్న బియ్యం, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరిజల వికాసం వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో దశాబ్దాలుగా పోడు, ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన వారందరికీ జూన్ 2న పట్టాలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు.

## యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-క్వై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించ డానికి ఇన్ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయట పడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

- **ఉద్యమ కార్యాచరణ వాయిదా**

**అమరావతి,మే20 (తెలుగు రేఖ):**

ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాధ్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

## రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ- ఏర్పాటు- చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోనివ్వాలన్నారు.మద్యంకుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభ కోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమా నులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయిం చింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

# సంపాదకీయం..

## ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ది తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷–తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు. గత ఆర్థిక సంవత్సరం 2024–25 జనవరి–మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024–25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024–25లో ఎన్‌ఎస్‌ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024–25 నాలుగో త్రైమాసికంతో పాటు– పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్‌ఎస్‌ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023–24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు–బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

## ఆ ఆరు ఎవరికి




హైదరాబాద్, మే20 (తెలుగు రేఖ): తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంపై మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంత కాలంగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నెలాఖారు లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇదే విషయంపై రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అప్పుడు.. ఇప్పుడూ అంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్న దాటినా ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గం కొలువుదీరలేదు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి విస్తరణపై ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నప్పటికీ ఖరారు మాత్రం కావటం లేదు. ఈ ఏడాది ఉగాది వేళ తప్పకుండా విస్తరణ ఉంటుందని భావించినప్పటికీ జరగలేదు. అయితే తాజాగా మంత్రివర్గ విస్తరణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ఇదే విషయాన్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనప్రాయంగా ధ్రువీకరించారు. శనివారం నిజామాబాద్ లో మాట్లాడిన ఆయన పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని . తుది నిర్ణయం మాత్రం పార్టీ హైకమాండ్ దే అంటూ ఓ ప్రశ్నకు జవాబునిచ్చారు. పీసీసీ చీఫ్ ప్రకటన ద్వారా . మంత్రివర్గ విస్తరణ ఈసారి తప్పకుండా ఉండొచ్చన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతాయి2024, డిసెంబర్ 7వ తేదీకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినా ఇంకా 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై విమర్శలు వస్తున్నాయి. ఆశావాహులు కూడా అలక పూనుతున్నారనే ప్రచారం జరుగుతోంది. పూర్తిస్థాయి కేబినెట్ ను ఏర్పాటు చేయాలని పార్టీలోని నేతలంతా కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కీలక నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఖాళీలను కూడా భర్తీ చేయాలని భావించినప్పటికీ లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చేసింది. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం . ఎన్నికలపై ఫోకస్ పెట్టాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు రావటంతో మళ్లీ పాలనపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. ఇదే సమయంలో పూర్తిస్థాయి కేబినెట్ టీమ్ తో ముందుకెళ్లాలని భావించినప్పటికీ పలు కారణాల రీత్యా వాయిదా పడుతూ వచ్చింది.మంత్రివర్గ విస్తరణ చోటు కోసం చాలా మంది ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరు స్థానాలు మాత్రమే ఖాళీ ఉండగా వీటి కోసం చాలా మంది నేతలు రేసులో ఉన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలు కూడా వీటిని ఆశిస్తున్నారు. దీంతో కేబినెట్ లో ఎవరికి చోటు దక్కబోతుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత కేబినెట్ లో నాలుగు ఉమ్మడి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. విస్తరణలో ఆ నాలుగు జిల్లాలకు కచ్చితంగా చోటు కల్పించాల్సి ఉంటుందన్న చర్చ గట్టిగా వినిపిస్తోంది.ప్రస్తుత కేబినెట్ లో ఉమ్మడి నిజామాబాద్ నుంచి ఎవరూ లేరు. ఇక్కడ్నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కేబినెట్ లో చోటు కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేబినెట్ లో కొనసాగుతున్నారు.

ఒకే ఇంట్లో ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి జి. వివేక్, ప్రేమ్ సాగర్ రావు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఒకరికి మాత్రమే ఛాన్స్ దక్కే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే ఇక్కడ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు లేరు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలిచి మాత్రమే ఖాతా తెరిచింది. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పార్టీలో చేరారు. ఆయన సిటీ నుంచి కేబినెట్ బెర్త్ ను కోరుతున్నారు. ఆయనే కాకుండా పలువురు నేతలు కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ బెర్త్ దక్కే అవకాశం ఉందన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ కోణంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి పేరును పరిశీలనలో ఉంది. దాదాపు ఆయనకు ఖరారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇక ఎస్టీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించే ఛాన్స్ ఉంది. ఈ కోణంలో ఒక్కరిద్దరి పేర్లు బలంగా తెరపైకి వస్తున్నాయి.ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యేతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేతలు కావటంతో . వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కవచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. ప్రస్తుత కేబినెట్ లో మైనారీవర్గాలకు చెందిన మంత్రి లేరు. దీంతో విస్తరణలో తప్పకుండా మైనార్టీ కోటా నుంచి ఒకరికి ఛాన్స్ దక్కటం ఖాయంగా కనిపిస్తోంది.ఆరు ఖాళీలు మాత్రమే ఉండి ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై పార్టీ అధినాయకత్వం లోతుగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు పరిశీలించిన హైకమాండ్% . త్వరలోనే పలువురి పేర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అవసరమైతే నాలుగు ఖాళీలను మాత్రమే భర్తీ చేసి%ొ% మరో రెండు ఖాళీలను తర్వాత భర్తీ చేసే అవకాశం ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది. వీటిపై ఈనెలాఖారులోపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

హైదరాబాద్, మే20 (తెలుగు రేఖ): రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే.. తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ.. దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం.. రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా.. అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా.. ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు.ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందన్నారు.ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు.దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల




పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది.సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ . సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు !సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది .!

## చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

హైదరాబాద్, మే20 (తెలుగు రేఖ): సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు. కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది.వెస్టర్న్ హైదరాబాద్‌లోని



గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రైన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు.చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళు తున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు.వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

## వోల్గా ఆర్చరీ అకాడమీకి ఆర్చరీ ఉపకరణాలు

- అందచేసిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు





**విజయవాడ, మే20(తెలుగు రేఖ):**
వోల్గా ఆర్చరీ అకాడమీకి రూ. 1.16 లక్షల విలువైన ఆర్చరీ ఉపకరణాలను అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులు కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా అందించారు. విలువిద్యలో క్రీడాకారులకు మరింత నైపుణ్యాలను అందించి.. వచ్చే ఒలింపిక్ క్రీడల్లో వోల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాన్ని సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందించి.. నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని, పీ 4 విధానం స్ఫూర్తితో క్రీడా పరికరాలను అందించేందుకు ముందుకొచ్చిన అమరావతి బోటింగ్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వీరు క్రీడా పరికరాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనదగ్గర ప్రతిభ ఉన్న విలువిద్య క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని.. వారికి మరింత నాణ్యమైన శిక్షణ అందిస్తే ఒలింపిక్‌తో పాటు– వివిధ అంతర్జాతీయస్థాయి పోటీ–ల్లోనూ రాణించే సత్తా ఉంద న్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వోల్గా ఆర్చరీ అకాడమీకి అమరావతి బోటింగ్ క్లబ్ మార్గదర్శిగా సహాయం అందించినట్లు– తెలిపారు. ఆర్చరీ అకాడమీ ఎలాంటి లాభాపేక్ష లేకుండా శిక్షణ అందిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తోందని.. ఈ నేపథ్యంలో బంగారు కుటుంబమైన అకాడమీకి సహాయమందించేందుకు బోటింగ్ క్లబ్ ముందుకొచ్చినట్లు– కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, వోల్గా ఆర్చరీ అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ నేషనల్ కమిటీ– సభ్యులు బీవీ రమణ, జిల్లా టెజరర్ జి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌కు ప్రమోషన్

- ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి

**ఇస్లామాబాద్, మే20( తెలుగు రేఖ):**



భారత్–పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ దాయాది దేశం పాకకలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్కడి సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా నియమించేందుకు అక్కడి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిసింది. ఇటీ–వల భారత్–పాకిస్థాన్‌ల మధ్య చోటు–చేసుకున్న ఘర్షణలో ఆసిం మునీర్ కీలక పాత్ర వహించినట్లు– దాయాది దేశం భావిస్తోందట. ఇందులో తామే పైచేయి సాధించినట్లు– చెబుతున్నట్లు– సమాచారం. ఇలా వారి సాయుధ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆర్మీ చీఫ్‌కు తాజా ప్రమోషన్ కట్టబెట్టినట్లు– స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్‌లోని ఉగ్ర, సైనిక స్థావరాలను తీవ్రంగా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి అనేక ఆధారాలను కూడా భారత సైన్యం విడుదల చేసింది. ఈ క్రమంలో పదుల సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు, అధికారులు మృతి చెందారని, అనేకమంది పాక్ సైనికులు గాయపడినట్లు– భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ తమదే పైచేయి అని భ్రమలో ఉన్న పాకిస్థాన్.. తమ సైన్యాధ్యక్షుడికి పదోన్నతి కల్పించడం గమనార్హం.

## తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్, మే20( తెలుగు రేఖ):**
దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు. నిత్యం ప్రజల రావణ సరుకు రావణా భారీ వాహనాలతో పాటు అనేక వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తాయి.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ మార్గాలని మరింత అభివృద్ధి చేయాలన్న అధికారుల కృషి ఫలించలేదు. కొన్ని కారణాల వలన అది కార్యరూపం దాల్చలేదు . తాజాగా ప్రధాన మంత్రి కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ పని ప్రారంభం కానుంది. గత ఎన్నికల్లో పర్యటన నిమిత్తం నిజామాబాద్కు వచ్చిన జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ ఇచ్చిన హామీ మేరకు జాతీయ రహదారి 63 అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి.దేశంలో ఉన్న కీలక జాతీయ రహదారులలో ఈ రహదారి కూడా ఒకటి. ఎన్ హెచ్ 63 రహదారి మహారాష్ట్రలో దౌండ్ దగ్గర మొదలయ్యి తెలంగాణ రాష్ట్రం, చతిస్గడ్ రాష్ట్రం మీదుగా 1065 కిలోమీటర్లు కొనసాగి ఒడిస్సా రాష్ట్రంలోని కోరాపూట్ లో ముగుస్తుంది. ఈ రహదారి తెలంగాణ రాష్ట్రంలో బోధన్, నిజామాబాద్, ఆర్మూరు, మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల, లక్సెట్టిపేట, ధర్మపురి, మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాలమీదుగా ఈ రహదారి ఉంటుంది.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు

- అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటు
- ఏలూరులో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ
- రాజమండ్రిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ ప్రధాన కేంద్రం
- సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,మే20(తెలుగు రేఖ):**
భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటు జరగనుందని, బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏలూరులో ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టూరిజం పాలసికి లోబడి కొన్ని ప్రాజెక్ట్‌లు వస్తాయని, వైజాగ్ త్వరలో అద్భుత నగరం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ భేటీ– అనంతరం నిర్ణయాలను మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... 'కూటమి ప్రభుత్వం లక్ష్యం ఐదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వడం. ఎస్ఐపీబీ సమావేశం తీస్కున్న నిర్ణయాలను క్యాబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసికి లోబడి కొన్ని ప్రాజెక్ట్‌లు వస్తాయి వైజాగ్ త్వరలో అద్భుత నగరం అవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరి అనేక సౌకర్యాలు ఉంటాయి. అమరావతిలో లా యూనివర్సిటీ–ఏర్పాటు– జరగనుంది. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ– ఏలూరులో ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమండ్రిలో ఏర్పాటు– చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం అని




వెల్లడించారు. వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతిఇచ్చారు. ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు ఉంటుందన్నారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు– చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. 20 శాతం సీట్లు– ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ అమలుచేస్తారు. 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీ–చర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతో పాటు– ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ కి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేసేందుకు ఆమోదం లభించింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో 615 ఎకరాల భూమి పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయించేందుకు అంగీకారం తెలిపింది. రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీ–సీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం లభించింది. రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది.



## తిరుమలలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం

- 42 అతిథి గృహాల పేర్లు మార్పునకు నిర్ణయం
- తిరుమల కొండల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు
- టిటిడి బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

**తిరుమల,మే20(తెలుగు రేఖ):**
తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు– తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇకపోతే తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ– ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది. ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగౌన సౌకర్యాల కల్పనకు కమిటీకి అప్పగించారు. స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం ఇచ్చింది. ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని బిగ్ క్యాంటీ–న్లు, జనతా క్యాంటీ–న్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదేలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం ఇచ్చింది. తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు– కేటాయించేందుకు ఆమోదం ఇచ్చింది. శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

- ఆపరేషన్ సిందూర్ చిన్ని యుద్ధం మాత్రమే
- కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

**న్యూఢిల్లీ,మే20(తెలుగు రేఖ):**
జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారత దేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది



పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.



## కుట్రపూరితంగా నోటీసులు

- కెసిఆర్‌కు నోటీసులపై కవిత

**హైదరాబాద్,మే20(తెలుగు రేఖ):**
తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ–సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ–సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు–నాట్లు– ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ–సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు– చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ–సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## నిన్న పెళ్లి...నేడు రిసెప్షన్

- కరెంట్ షాక్‌తో వరుడు మృతి
- గ్రామంలో విషాదఛాయలు

**మహబూబ్‌నగర్,మే20(తెలుగు రేఖ):**
వధువు కాళ్ల పారాణి ఆరకముందే పెను విషాదం చోటు చేసుకుంది. పెళ్లి కూతురు కట్టుకున్న కలల సౌధం పేక మేడలా కూలిపోయింది. పెళ్లి జరిగిన మరుసటి రోజే పెళ్లి కుమారుడు చనిపోయాడు. రిసెప్షన్‌కు కొన్ని గంటల ముందు వరుడు విగత జీవిలా మారాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు–చేసుకుంది. ఈ పెను విషాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా, బయ్యారం మండలం, కోడి పుంజుల తండాకు చెందిన25 ఏళ్ల ఇస్లావత్ నరేష్, అదే ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల జాహ్నవికి ఘనంగా పెళ్లి జరిగింది. మంగళవారం రిసెప్షన్‌కు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. మరికొన్ని గంటల్లో రిసెప్షన్ మొదలవ్వనుంది. నరేష్ కరెంట్ మోటార్ ఆన్ చేస్తుండగా.. షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నరేష్ చనిపోవటం జాహ్నవి తట్టుకోలేకపోయింది. కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. నరేష్ మరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నరేష్ పెళ్లి రిసెప్షన్ రోజే కన్నుమూయటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed and Published by V. SHANKARA SHARMA, Published at 2-10-18, MUKARAMPURA, KARIMNAGAR-505001,
RNI No. TELTEL/2010/31853, Editor: Eldi Ravinder, telugurekha1984@gmail.com, 9963197573.